క్లుప్తంగా

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

గీసుకొండ: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ వెన్నె కృష్ణ వేణి కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఎంపీఓ ఆడెపు ప్రభాకర్,చంద్రకాంత్, కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



సంగెం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ తదితరులు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి తెలిపారు. బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో మాజీ జడ్పీటీసీ, పల్లారుగూడ ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మ, కాపులకనిపర్తి పీఏసీఎస్ చైర్మన్ దొమ్మాటి సంపత్‌గౌడ్‌లతో పాటుగా పల్లారుగూడ, లోహిత, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన గుగులోత్ గోపిసింగ్, భద్రునాయక్, దొమ్మాటి దర్శనం, చెరుకు యాదగిరి, చెవ్వ రాజ్‌కుమార్, కొమ్మారెడ్డి బాలిరెడ్డి, రాజారెడ్డి, బాలశివారెడ్డి, శౌరెడ్డి, అల్లం రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నర్సంపేట : పట్టణంలోని 152వ బూత్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్‌ను గెలిపించాలని బుధవారం బూత్ అధ్యక్షుడు రమేష్ పాండ్యా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బాల్నె జగన్, నిలీష్, కనుక గణేష్, రవి పాల్గొన్నారు.

లీకేజీలకు మరమ్మతులు



సాక్షి ఎఫెక్ట్..

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలోని ఎస్సీ కాలనీలో పైపులైన్ లీకేజీ వల్ల సంఘట నపై 'వృథాగా పోతున్న తాగునీరు' శీర్షికన సా క్షిలో బుధవారం కథనం ప్రచురితమైన విష యం విదితమే. ఈ మేరకు స్పందించిన అధి కారులు లీకేజీ పనులకు మరమ్మతులు చేయించారు. పైపులైన్‌ను గుర్తించి పనులు పూర్తి చేశా రు. దీంతో ఎస్సీ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పంచా యతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర ఆనంద్, సిబ్బంది పుట్టపాక రాజేందర్, మాదాసి సదయ్య పాల్గొన్నారు.

పూలే భవనాన్ని నిర్మించాలి

నర్సంపేట: పట్టణంలోని గాంధీనగర్‌లో స్వర్ణకార వీధిలో పూలే భవనాన్ని నిర్మించాలని యువజన సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ కోరారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయ అధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణకార వీధిలో దాత దొడ్డ మోహన్‌రావు తన ఇంటిని ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి అప్పగించిన భవనం నిరుపయోగంగా ఉంటుందని తెలిపారు. సదరు భవనంలో పూలే భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పూలే వారసుల రాజ్యం డివిజన్ అధ్యక్షురాలు గాదం స్వప్న, డివిజన్ అధ్యక్షుడు పైండ్ల గగన్, యువజన సంఘాల సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్; జనతా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామోజు మురళి, బాల్నె సుభాష్, మార్షల్ యూత్ కన్వీనర్ శివ, శ్రీనుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోలింగ్ స్లిప్పుల పంపిణీ

గీసుకొండ: మండలంలో గురువారం నుంచి ఎంపీ ఎన్నికల పోలింగ్ స్లిప్పులను బూత్ లెవల్ అధికారులు పంపిణీ చేయాలని తహసీల్దార్ రియాజుద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని 52 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీ వి జిల్‌కు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు ఇవ్వాలన్నారు. సీ విజిల్, ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలను అందించారు.

ఆర్థికసాయం

గీసుకొండ: మండలంలోని చంద్రయ్యపల్లికి చెందిన రాజమ్మ ఇటీవల మృతి చె ందగా దాతలు బుధవారం ఆర్థికసాయం అందించారు. మనుగొండకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి రూ. 5 వేలు, గీసుకొండకు చెందిన ఎస్‌బీఐ రిటైర్డ్ మే నేజర్ లక్ష్మినారాయణ రూ. 5 వేలు సాయం చేయగా స్థానికులు బాధిత కుటుంబానికి అందించారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల హవా


ప్రసన్న


లక్ష్మి


చందన


ఐశ్వర్య


నర్సంపేట: విద్యార్థులను అభినందిస్తున్న కాకతీయ కళాశాల డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి


ఎం.సుస్మిత


తేజ


ఖానాపురం : విద్యార్థులను అభినందిస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు


రమ్యశ్రీ


పూజిత


పావని


వెంకటేష్


కీర్తన


రామకృష్ణ


పల్లవి

నర్సంపేట: ఇంటర్ ఫలితాల్లో నర్సంపేటలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పట్టణంలోని కాకతీయ కళాశాలకు చెందిన ఎంపీబీ విభాగంలో డి.శ్రీధర్ 990 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించాడు. ఎంపీడీ మొదటి సంవత్సరం విద్యార్థి కె.బిందు 465 మార్కులతో రాష్ట్రస్థాయిలో నాల్గో ర్యాంకు, బీపీసీ విభాగంలో జి.గంగోత్రి 428, ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఆర్.సాహిత్య 975, ఎండీ.నుస్రత్ 963 మార్కులను సాధించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏటకూతురు వీరారెడ్డి, అధ్యాపకులు అభినందించారు. అలాగే పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యున్నత మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ గాదె రమేష్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) గ్రూపులో పట్టం నవ్య 482, జి.ప్రసన్న 471, ఎంఎల్‌టి గ్రూపులో ఎం.అంకిత 455, బి.శివ 448, ఈటీ గ్రూపులో బి.గణేష్ 401, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) గ్రూపులో మగ్గిడి శ్రావణి 1000కి 957, అజ్మీరా సింధు 957, డి.జ్యోత్స్న 944, ఎంఎల్‌టి గ్రూపులో పెండ్లి ప్రవర్ష 936, బి.ఆస్మిత 925, ఈటి గ్రూపులో 805 మార్కులను సాధించారు.

బాలాజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ జూనియర్ కళాశాల విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ సంపత్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో నాంపెల్లి బ్రిందా 467, బైపీసీలో నాగెల్లి పూజిత 426, సీఈసీలో నీరుటి స్పందన 488, సెకండియర్ ఎంపీసీ విభాగంలో ముదరుకోళ్ల వర్షిత 986, బైపీసీలో బాధావత్ హన్సిక 971, సీఈసీలో ఎదునూరి భరత్ చంద్ర 902 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

చెన్నారావుపేట: ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి బుధవారం తెలిపారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండియర్‌లో ప్రసన్న 939, రవళి 936, సీఈసీ సెకండియర్‌లో లక్ష్మి 851, స్రవంతి 809 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫస్టియర్‌లో చందన 476, వైష్ణవి 474, సీఈసీ ఫస్టియర్‌లో ఐశ్వరయ్య 435, జలజ 435, అంజలి 399 మార్కులు సాధించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో ఎంపీహెచ్‌డబ్ల్యూ ఇంటర్ ఫస్టియర్‌లో చందన 476 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి బుధవారం తెలిపారు. సెకండియర్ బైపీసీలో గుగులోతు పావని 936 మార్కులు, ఎంపీసీలో గొర్రె నందిని 838, సీఈసీ లో సింగరబోయిన వెంకటేష్ 903, ఫస్టియర్ ఎంపీసీలో వేమునూరి కీర్తన 458 మార్కులు, బైపీసీలో పెండ్యాల అక్షయ 422 , సీఈసీలో సౌమ్య 416 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సత్తాచాటిన గురుకుల విద్యార్థులు

నెక్కొండ: టీఎస్ఆర్ఎస్ స్కూల్/ జూనియర్ కళాశాల (బాలిక) విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ రవీందర్ బుధవారం తెలిపారు. తమ కళాశాల ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు బైపీసీలో ఎం.సుస్మిత 437, మనీష 435, ఉషా 432, ఎంపీసీలో 470 మార్కులకు టి. తేజ 467, ప్రతిక, కీర్తన, హాసిని, సాయిగీత 466 మార్కులు సాధించారన్నారు. అలాగే సెకండియర్ బైపీసీలో పి.రమ్యశ్రీ 986, టి.స్వాతి, ఎం.అఖిల 983 సాధించారని, ఎంపీపీలో డి.పూజిత 985, సీహెచ్.వర్షిణి 984, కె. తేజస్వి 980 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

సంగెం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గవిచర్ల మోడల్ స్కూల్, కస్తూర్బిగాంధీ విద్యాలయం విద్యార్థులు ప్రభంజనం మోగించినట్లు ప్రిన్సిపాళ్లు సునీల్ రెడ్డి, ముజుబూర్ రహమాన్, నీలిమలు తెలిపారు

టాపర్లుగా

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో 56 మందికి 43 మంది, ఫస్టియర్‌లో 52 మందికి 28 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఎంపీసీలో జాతోట్ సాహితి 977, నీలం అలేఖ్య 975, బైపీసీలో పెద్దపల్లి భార్గవి 942, ఫస్టియర్ బైపీసీలో పొన్నాల నిషారాణి, 421 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు.

మోడల్ స్కూల్ లో టాపర్‌గా శరణశ్రీ

సెకండియర్‌లో 71 శాతం, ఫస్టియర్‌లో 48 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో గ్రూపుల వారిగా ఎంపీసీలో 87 శాతం, బైపీసీలో 100 శాతం, సీఈసీలో 41 శాతం మొత్తం 100 మంది పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ ముజుబుర్ రహమాన్ తెలిపారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో 66 శాతం, బైపీసీలో 56 శాతం, సీఈసీలో 18 శాతం మొత్తం 114 మంది పరీక్షలకు హాజరు కాగా 55 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

మోడల్ స్కూల్స్ జిల్లా టాపర్ ఎంపీసీలో 969 మార్కులు సాధించి బెజ్జాల శరణశ్రీ ప్రథమస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో 959 మార్కులతో ఎండి. సాధిక్, 952తో ఎస్.సుశాంత్, బైపీసీలో 945 మార్కుల సాధించి 845 మార్కులతో మోనిక ద్వితీయస్థానంలో ప్రథమ సంవత్సరం బైపీసీలో 421 పొన్నాల నిషారాణి, ఎంపీసీలో 422 సింధు ప్రథమస్థానంలో నిలిచారు.

కేజీబీవీలో

స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎంపీహెచ్ ద్వితీయ సంవత్సరంలో 91 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా గోసంగి రచన 909 మార్కులు, ప్రథమ సంవత్సరంలో 91 శాతం, ఆళ్ల వైష్ణవి 457/460 సాధించారు. సీఈసీలో ఫస్టియర్‌లో 83 శాతం, సెకండియర్‌లో 57 శాతం ఉత్తీర్ణత సాధించారు.

నల్లబెల్లి: కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థులు ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్‌లో శ్రీవాణి 462, వైష్ణవి 450, సెకండియర్‌లో జాహ్నవి 969, వర్షిత 951 మార్కులు సాధించారు. సీఈసీ ఫస్టియర్‌లో నందిని 448, వర్షిత 425, సెకండియర్‌లో హేమలత 935, శ్రావణి 930 మార్కులు సాధించారు.ఎస్ఓ సునిత,టీచర్లు అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

పర్వతగిరి: టీఎస్ మోడల్ స్కూల్‌లో రెండో సంవత్సరం 80 శాతం ఉత్తీర్ణత, మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి తెలిపారు. ఫస్టియర్ విద్యార్థి రామకృష్ణ 465 మార్కులు సాధించి స్టేట్ 5వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.


హేమలత


జాహ్నవి


నందిని


శ్రీవాణి

ఖానాపురం: మండలంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సైనిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు 75 మందికి 67 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసస్వామి, డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీసీ సెకండియర్‌లో ప్రశాంత్ 982, భీముడు 971, శివ 979 మార్కులు సాధించారు. అలాగే బుధరావుపేట మోడల్‌స్కూల్‌లో ఫస్టియర్‌లో 78 మందికి గాను 67 మంది, సెకండియర్‌లో 86 మందికి గాను 79 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందులో ఎంపీసీ ప్రథమ ఫస్టియర్‌లో శివదుర్గ 435, బైపీసీలో దివ్య 430, సీఈసీలో శ్రీవల్లి 466, ఎంపీసీ సెకండియర్‌లో వర్షిత 964, బైపీసీలో సాయిప్రియ 971, సీఈసీలో త్రివేణి 809 మార్కులు సాధించారు. అలాగే అశోక్‌నగర్ కేజీబీవీలో ఎంపీసీ ఫస్టియర్‌లో తొమ్మిది మందికి గాను ఇద్దరు, బైపీసీలో 14 మందికి గాను ఐదుగురు, ఎంపీసీ సెకండియర్‌లో ఒక్కరు, బైపీసీలో నలుగురికి గాను ఇద్దరు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ మేనక తెలి పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అ బ్దులాహద్ ఎంపీసీ ఫస్టియర్‌లో 463, ఎంపీసీ సెకండియర్‌లో విష్ణు 764, బైపీసీలో పల్లవి 856 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శేషాచారి తెలిపారు.

గీసుకొండలో సత్తాచాటిన విద్యార్థులు

గీసుకొండ: మండలంలోని కొనాయమాకులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు వంచనగిరి కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం మెరుగైన ఫలితాలు సాధించారు. కేజీబీవీకి చెందిన డి.శిరీష ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండియర్ ఫలితాల్లో 674 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అలాగే కొనాయమాకుల కళాశాలకు చెందిన ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని ఎండీ సోఫియా పర్వేజ్ 937 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పలువురు అభినందించారు.


సాహితి


అలేఖ్య


శరణశ్రీ


రచన


వైష్ణవి


సింధు


నిషారాణి


పర్వేజ్


శిరీష

ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



దుగ్గొండి: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్లు డిప్యూటీ తహసీల్దార్ ఉమారాణికి బుధవారం వినతిపత్రం అందించారు. ఉచిత బస్సుపథకంతో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రూ. 5 లక్షల బీమా వర్తింపజేయాలని, 10 వేలు ఉన్న ఆటో ఇన్సూరెన్స్‌ను రూ.వెయ్యికి తగ్గించాలని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మోడెం విద్యాసాగర్, కొడగాని బాపురావు, గోవిందు రాజు, హర్షద్, సురేష్, గైని భాస్కర్, దార సురేందర్, భూర రామకృష్ణ, సాంబమూర్తి, అశోక్, బాబు, స్వామి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం



గీసుకొండ: గ్రేటర్‌లోని గొర్రెకుంటలో వృద్ధుల ఆనంద ఆశ్రమంలో హన్మకొండ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటరెడ్డి, కోశాధికారి బొమ్మనేని పాపిరెడ్డి, ఆశ్రమ మేనేజింగ్ ట్రస్టీ ఈటెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



నర్సంపేట: పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో 2008-09 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ వ్యాయామ గురువర్యులు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఎంపైర్ కొమ్ము రాజేందర్‌ను బుధవారం శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు దాసరి ప్రశాంత్, యాట మోహన్ మాట్లాడుతూ 2024లో పారిస్ నగరంలో జరుగబోయే ఒలింపిక్స్‌కు భారతదేశం తరపున బ్యాడ్మింటన్ క్రీడారంగంలో టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికవడం గర్వకారణం అన్నారు. అనేక అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించి మంచి గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. మా భవిష్యత్ తరాలకు ఒక మార్గదర్శకుడిగా ఉంటూ మమ్మల్ని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న సందర్భాలను ఇప్పటికీ మరచిపోలేమన్నారు. యాట మోహన్, ప్రశాంత్, రంజిత్, యారియా, అశోక్, అనిల్, మధు, రాజేష్, రాకేష్, సంతోష్, మహేష్, రాజు, సందీప్, మోహన్, అరుణ్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

వర్ధన్నపేట: మడికొండలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు వర్ధన్నపేట నుంచి మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సీఎం బహిరంగసభను విజయవంతం చేయడంలో భాగంగా తన వంతు కృషిగా కార్యకర్తలను, నాయకులను తరలించడం జరుగుతుందన్నారు.

సంగెం: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు సంగెం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా బుధవారం తరలివెళ్లారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆగపాటి రాజు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పులి సాంబయ్య, గుండేటి రాజేష్, మునుకుంట్ల శ్రీనివాస్, మెట్టుపల్లి బాబు, నల్లతీగల రవి, మోహన్, బెజ్జాల రాజు, పులి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


సంగెం : జెండా ఊపి ప్రారంభిస్తున్న రాజు

వర్ధన్నపేటలో మోకాలి చిప్ప మార్పిడి


మోకాలి చిప్పను మారుస్తున్న వైద్య బృందం

వర్ధన్నపేట : కార్పొరేట్ ఆస్పత్రుల్లోని నగరాల్లో శస్త్ర చికిత్స చేసి మోకాలి చిప్ప మార్పిడి ప్రక్రియను వర్ధన్నపేట పట్టణంలోని వెంకటేశ్వర మల్టీ ఆస్పత్రిలో వైద్యబృందం శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా నిర్వహించి అభినందనలు అందుకున్నారు. మండలంలోని కట్ర్యాలకు చెందిన బండారి లలిత కొంత కాలంగా మోకాలు నొప్పులతో బాధపడుతోంది. ఈ క్రమంలో వెంకటేశ్వర ఆస్పత్రికి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకుంది. వైద్యుల బృందం ఆమె మోకాలి చిప్ప మార్పిడి చేస్తామని చెప్పగా ఆమె ఒప్పుకుంది. బుధవారం వైద్య బృందం డాక్టర్ రాజనరేందర్‌రెడ్డి, డాక్టర్ ప్రణీత్ ఎంఎస్ ఆర్థో ఇతర వైద్య బృందం, సిబ్బందితో కలిసి విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి 24 గంటలలోపే పేషంట్‌ను నడిపించారు. దీంతో రోగి కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నర్సంపేట : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించడం కోసం అహర్నిశలు కృషి చేయాలని మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ప్రతి వారం వీక్లీ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా పిల్లలను తయారు చేయడం లక్ష్యమన్నారు. ప్రిన్సిపాల్ కడియం శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ తీసుకువస్తున్నట్లు తెలిపారు. యూ నియన్ బ్యాంకు మేనేజర్ వినోద్‌కుమార్, కోటక్ మహేంద్ర బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఊర్మిళాదేవి, వైస్ ప్రిన్సిపల్ ఆకాష్, పాల్గొన్నారు.



క్రైం కార్నర్

ఆటో బోల్తా..మహిళ మృతి

చెన్నారావుపేట: ఆటో బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని సూరిపల్లి-నెక్కొండ ప్రధాన రహదారిలో టేకులతండా మూలమలుపు వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... వరంగల్ నగరంలోని కరీమాబాద్‌కు చెందిన రావుల సరిత(30) పాత చీరల వ్యాపారం చేస్తుంది. బుధవారం ఆటోలో సూరిపల్లి నుంచి నెక్కొండ వైపు వెళ్తుండగా టేకులతండా మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో సరిత అక్కడికక్కడే మృతి చెందగా ఆటోడ్రైవర్ లక్ష్మణ్‌కు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఎస్సై గూడ అరుణ్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ తీగ తెగిపడి పామాయిల్ తోట దగ్ధం

సంగెం: 11కేవీ విద్యుత్ తీగ తెగిపడి మొక్కజొన్న కంకి, పామాయిల్ తోట, తాటిపత్రిలు కాలిపోయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గవిచర్లకు చెందిన బాధిత రైతు గూడ పెద్ద సుదర్శన్‌రెడ్డి ఉప్పుకుంట సమీపంలోని వ్యవసాయ భూమిలో ఉన్న ఎస్ఎస్ 4 ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగ తెగిపడడంతో బుధవారం సాయంత్రం 4 ఎకరాల్లోని మొక్కజొన్న కంకి కుప్ప, ఎకరం పామాయిల్, మూడు ఎకరాల్లోని డ్రిప్ పైపులు అంటుకుని దగ్ధమయ్యాయి. గమనించిన రైతు స్థానికులతో కలిసి కొంతమేరకు మంటలు ఆర్పివేశాడు. ఈ ఘటనలో రైతుకు సుమారు రూ.2 లక్షలు నష్టం వాటిల్లిందని విద్యుత్‌శాఖ పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వర్ధన్నపేట : బైక్ నడుపుతున్న వ్యక్తికి గేదెలు అడ్డం రావడంతో వాటిని ఢీ కొట్టగా అదుపు తప్పి కింద పడడంతో తీవ్రగాయాలైన సంఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. మహబూబాబాద్ జిల్లా మునిగాల గ్రామానికి చెందిన బైసా లింగం ఐనవోలు మండలం సింగారం వెళ్లి తిరిగి తన ఇంటికి వెళ్తున్న క్రమంలో బుధవారం ఉదయం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి వర్ధన్నపేట మునిసిపాలిటీ ఎదురుగా గేదెలు రాగా వాటిని ఢీ కొట్టడంతో బైక్ అదుపు తప్పి కింద పడగా తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం ఆయనను వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరికి..

నెక్కొండ : ఓ బైక్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుండ్రపల్లికి చెందిన యువకులు అఖిల్, శివ ఇద్దరు బైక్‌పై నెక్కొండకు వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో నెక్కొండలోని గుండ్రపల్లి రోడ్డు మూలమలుపు వద్ద బైక్ ప్రమాదవశాత్తు అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో అఖిల్‌కు తీవ్ర గాయాలు కాగా శివకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుల్ని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతున్నారు.

వికలాంగ యువతి అదృశ్యం



పర్వతగిరి: వికలాంగ యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని మూడెత్తులతండాలో చో టు చేసుకుంది. ఎస్సై జి.వెంకన్న కథనం ప్రకారం మూడెత్తులతండాకు చెందిన జాటోతు బిచ్చ కూతురు శిరీష మూగ, చెవిటి యువతి గత నవంబర్ 17 నుంచి కనిపించకుండా పోయింది. ఈ విషయమై యువతి తండ్రి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం వెతుకుతున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఎస్సై 8712685242, పీఎస్ 81712685028 నంబర్లకు తెలపాలని కోరారు.

పరామర్శ

ఖానాపురం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వికలాంగుడి కుటుంబాన్ని మండల దివ్యాంగుల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. బుధరావుపేటకు చెందిన సులేమాన్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఏపీజే అబ్దుల్‌కలాం దివ్యాంగుల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించి రూ.6వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సంఘం బాధ్యులు జగ్గయ్య, కుమార్, శ్రీను, చిట్యాల దయాకర్, మహేష్, జగదీష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి కిందపడి చికిత్స పొందుతున్న గీత కార్మికుడు ఎల్లగౌడ్‌ను ఎల్లాయగూడెం గౌడ సంఘం అధ్యక్షుడు బుచ్చిరాములు బుధవారం పరా మర్శించారు. వెంకటేశ్వర్లు, యాకయ్య, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు రాజారాం, వెంకటేశ్వర్లు ఉన్నారు.

హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుకొండ: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు విఫల మైందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్‌లోని 15వ డివిజన్ గొర్రెకుంటలో ఎంపీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించే దిశగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లవ్‌రాజు, సమిండ్ల బాబు, చిన్నస్వామి, వీరగోని రాజ్‌కుమార్, జెడ్పీటీసీ ధర్మారావు, సుంకరి శివ, గోలి రాజయ్య, దొంగల రమేష్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.